క్లుప్తంగా

హరితహారం చెట్టు నరికివేత



వేటుకు గురైన చెట్టు

వీర్నపల్లి: సీతారాంనాయక్ తండాలో హరిత హారం చెట్టు నరికివేత శనివారం గొడవకు దారి తీసింది. స్థానికుల వివరాల ప్రకారం.. రహ దారికిరువైపులా హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఏపుగా పెరిగిన చెట్టు కొనుగోలు కేంద్రానికి వెళ్లే లారీకి తగులుతుం దని జవహర్‌లాల్‌నాయక్ తండాకు చెందిన ఓ వ్యక్తి నరికేశాడు. దీనిపై సదరు వ్యక్తి, స్థానికు లకు మధ్య గొడవ జరిగింది. అనుమతి లేకుం డా చెట్టు నరికిన అతడిపై చర్యలు తీసు కోవాలని సీతారాంనాయక్ తండా వాసులు గ్రామ పంచాయతీ సిబ్బందికి చెప్పారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



విగ్రహాలను సిద్ధం చేస్తున్న దృశ్యం

ముస్తాబాద్: గూడెంలోని పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మని ఆలయ కమిటీ బాధ్యుడు ఎల్లాగౌడ్ తెలిపారు. పురాతన ఆలయాన్ని ఇటీవల భక్తుల చందాలతో పూర్తి చేశామన్నారు. ఈనెల 12 నుంచి 18 వరకు ఆలయంలో ప్రత్యేక ఉత్స వాలను నిర్వహిస్తామన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బోనాలు సమర్పిస్తామని, ప్రతిష్ఠాపన పూజలు చేస్తారని అన్నారు. ఉత్స వాలను విజయవంతం చేయాలని కోరారు.

విశ్వరూప మహాసభకు తరలిన నాయకులు



ఎల్లారెడ్డిపేట నుంచి వెళ్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: హైదరాబాద్‌లో శనివారం నిర్వ హించిన మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వ రూప మహాసభకు శనివారం ఎల్లారెడ్డిపేట మండలం నుంచి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల కేం ద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో సభకు వెళ్లారు. లక్ష్మణ్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. వర్గీకరణ బిల్లు అమలుకు పెద్దఎత్తున మాదిగ లు తరలివచ్చినట్లు లక్ష్మణ్ తెలిపారు.

దీపావళి శోభ..









సిరిసిల్లటౌన్: ఆనందకేళి దీపావళి పండుగ సందర్భంగా అన్ని వ్యాపార సంస్థలు శనివారం సందడిగా మారాయి. మహాలక్ష్మి, కేదారేశ్వర పూజల కోసం అవసర మైన సామగ్రి, పూజాద్రవ్యాలు, అరటి పత్రాలతో పాటు మామిడాకుల తోరణాలు, కొబ్బరి ఆకులతో ఆయా వ్యాపార సంస్థల ఎదురుగా స్వాగత తోరణాలు కట్టడం ఆనవాయితీ. పట్టణంలోని అన్ని వాణిజ్య, వ్యాపార సంస్థలను విద్యుత్ దీపాలతో కూడిన తోరణాలతోనూ అలంకరించారు. ఒకరోజు ముందే సిరిసిల పట్టణం నరకచతుర్థి(భోగి), దీపావళి శోభను సంతరించుకుంది. దీపావళి అమ్మకాలతో పట్టణంలోని మార్కెట్ కళకళలాడింది. కొబ్బరికాయలు, ప్రసాద సామ గ్రి, ప్రమిదలు, పటాకులు, అరిటాకులు, గుమ్మడికాయలు తదితర వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారిపోయింది. స్థానికంగా తయారైన వాటితో పాటు అంతర్రాష్ట్రాల నుంచి దిగుమతైన ప్రమిదలు ఆకర్షణీయమైన డిజైన్లలో ఆకట్టుకున్నాయి. వివిధ వ్యాపార, వాణిజ్య, గృహ సముదాయాలను విద్యుద్దీపాల తో అందంగా అలంకరించారు. వ్యాపార, వాణిజ్య సంస్థలతో పాటు చిన్న, పెద్ద అన్ని రకాల దుకాణాల్లో లక్ష్మీ పూజలకు పూలు, పండ్లు, స్వీట్లు కొనుగోలు చేశారు. టపాసుల దుకాణాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

దమ్ము తీయలేం..!

- బీటీ రోడ్లపై లేస్తున్న దుమ్ము
- వాయు కాలుష్యంతో స్థానికులకు తప్పని గోస
- మట్టి పోయడమే కారణం

బోయినపల్లి: అసలే శీతాకాలం.. ఆపై బీటీ రోడ్లపై తీవ్రమైన దుమ్ము లేవడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బోయి నపల్లి నుంచి వేములవాడ వరకు రెండేళ్ల కింద బీటీ రోడ్డు నిర్మించారు. పలుచోట్ల బీటీ లేచిపోయింది. ఈ రోడ్డులో బోయినపల్లి తపాలా కార్యాలయం ఎదురు గా మూల వద్ద ఒకపక్కకు బీటీ లేచిపోయింది. లేచిపో యిన బీటీ స్థలంలో ఇటీవల మొరం పోశారు. రోడ్డుపై వాహనాల రాకపోకలతో తీవ్రమైన దుమ్ము లేస్తోంది. రోజు అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. దుమ్ము ఇళ్లలోకి వస్తోందని ఈ ప్రాంత ప్రజలు వాపో తున్నారు. స్తంభంపల్లి వెళ్లే దారిలో పలుచోట్ల బీటీ లేచిపోయింది. బోయినపల్లి నుంచి మర్లపేట గ్రామానికి వెళ్లే దారిలో సైతం వాహనాల రాకపో కలతో దుమ్ము లేస్తోంది.

ప్యాచ్‌వర్కులు శూన్యం

బీటీ రోడ్డుపై కంకర తేలిన చోట్ల ప్యాచ్‌వర్కులు చేయడం లేదని పలువురు పేర్కొంటున్నారు. బీటీ లేచిన చోట కంకర పోసి బీటీ చల్లుతారు. ఇలా చేస్తే దుమ్ము లేచే వీలుండదు. అయితే నిధుల లేమి సాకుతో పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. అసలు బీటీ రోడ్లపై మట్టి పోయద్దంటారు.. అటువంటిది బీటీ రోడ్డుపై మట్టి పోస్తే ఎలా అని ప్రశ్నిస్తు న్నారు. మట్టి పోసిన చోట నీళ్లు చల్లితే దుమ్ము లేచే వీలుండదని అంటున్నారు. శీతాకాలం కావ డంతో దుమ్ము లేచి తీవ్రంగా వాయు కాలుష్యం నెలకొంటోందని పేర్కొంటున్నారు. దుమ్ము, దగ్గు తదితర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాద ముందని వాపోతున్నారు.



బోయినపల్లి పోస్టాఫీస్ రోడ్డులో లేస్తున్న దుమ్ము

మార్కెట్‌లో మట్టి ప్రమిదలు



వేములవాడలో మట్టి ప్రమిదలు

వేములవాడఅర్బన్: పట్టణంలో దీపావళి సం దర్భంగా మార్కెట్‌కు మట్టి ప్రమిదలు వచ్చాయి. పండుగ సందర్భంగా మట్టి ప్రమిదల్లో నూనె పోసి ఇంటి ముందు దీపా లు వెలిగిస్తారు. పట్టణవాసులు వాటిని కొను గోలు చేస్తున్నారు. ధర డజన్‌కు రూ.60.

ముందస్తు దీపావళి వేడుకలు



రుద్రంగి: పూలతో అలంకరించి దీపాలు వెలిగిస్తున్న విద్యార్థులు

రుద్రంగి/తంగళ్లపల్లి: రుద్రంగి మండల కేం ద్రంలోని ఓ పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తరగతి గదులను పూలతో అలం కరించి దీపాలు వెలిగించారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్ మాట్లాడారు. డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేశ్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో..



తంగళ్లపల్లి: దీపాల ఆకృతిలో విద్యార్థులు

తంగళ్లపల్లి మండ లంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ముం దస్తు దీపావళి వేడక లు నిర్వహించారు. విద్యార్థులు దీపాలు వెలిగించారు. దీపాల ఆకృతిలో కూర్చొని విన్యాసాలు చేశారు. ఉపాధ్యాయులు, పాల్గొ న్నారు.

అద్దె భవనంతో తిప్పలు..!



అద్దె భవనంలో ఆరోగ్య ఉప కేంద్రం

కోనరావుపేట: అద్దె భవనమే ముద్దు.. కొత్త భవనం వద్దన్న చందంగా తయా రైంది వట్టిమల్ల ఆరోగ్య ఉప కేంద్రం పరిస్థితి. వట్టిమల్లలో ఆరోగ్య ఉప కేం ద్ర భవనం కొన్నేళ్ల క్రితం నుంచి అద్దె భవనంలో కొనసాగుతోంది. అసౌక ర్యాల మధ్య కొనసాగుతున్న ఆరోగ్య ఉపకేంద్రానికి రూ.16 లక్షలు మం జూరు కాగా.. నూతన భవనాన్ని నిర్మిం చారు. సొంత భవన నిర్మాణం పూర్తయి నా.. ఇంకా అద్దె భవనంలోనే వైద్య సేవలు కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తు న్నారు. సొంత భవనంలోకి మార్చి సేవ లందించాలని కోరుతున్నారు.



వట్టిమల్లలో నూతన భవనం

చిత్రకథ

ప్రమాదకరంగా గుంత

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ శివారులోని వేములవాడ–నాంపల్లి రహదారి నిమ్మెర్రై బ్రిడ్జి వద్ద వర్షాకాలం వరద తాకిడికి రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. రాత్రి వాహన దారులకు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు గుంతను పూడ్చాలని స్థానికులు, వాహన దారులు కోరుతున్నారు.



తుల ఉమకు అండగా ఉంటాం

- ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్



తుల ఉమతో మాట్లాడుతున్న విష్ణునాథ్, ఆది శ్రీనివాస్

వేములవాడ: బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించిన బీజేపీ అధిష్టానం నమ్మినవారిని నట్టింట్లో ముంచిందని, సిద్ధాంతాలను తుంగలో తొక్కిందని, వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేసిం దని, ఈ తరుణంలో బీసీ బిడ్డ తుల ఉమకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుం దని ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, కాంగ్రె స్ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. వేములవాడ పట్టణంలోని ఆమె నివాసంలో శనివారం కలిసి ఉమ బాధలను పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, మంచి భవిష్యత్ కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఆహ్వానించారు.

బెల్టుపై ఉక్కుపాదం..!

- ఎన్నికల నేపథ్యంలో నిఘా పెంచిన పోలీస్
- గ్రామాల్లో ఇప్పటికే దుకాణాలు మూసివేత
- మద్యం సీజ్.. విక్రేతలపై కేసులు



ఇల్లంతకుంటలో మద్యం సీజ్ చేసిన పోలీసులు(ఫైల్)

తంగళ్లపల్లి(సిరిసిల్ల): ఇల్లంతకుంట పోలీసులు బెల్టు దుకాణాలపై కొరడా ఝులిపిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమ లులోకి రావడంతో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులపై పోలీసులు దృష్టి పెట్టారు. మండలంలో 33 గ్రామ పంచాయతీలుండగా.. మండలవ్యాప్తంగా విచ్చలవిడిగా బెల్టు షాపులు సాగుతున్నట్లు ఆరోపణలుండేవి. కాగా ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని మండల వాసులు చెబుతున్నారు. ఇల్లంత కుంట ఎస్సై దాస సుధాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. బెల్టు షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతూ.. మద్యం సీసాలను సీజ్ చేస్తూ కేసులు నమోదు చేయడంతో దాదాపు బెల్టు షాపులన్నీ మూతపడ్డాయి.

145 మంది బైండోవర్

మండల వ్యాప్తంగా అక్రమంగా మద్యం విక్రయిస్తూ బెల్టు షాపు లు నిర్వహిస్తున్న, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశ మున్న 145 మందిని తహసీల్దార్ ముందు ఇప్పటికే బైండోవర్ చేశారు. రూ.87,350 విలువైన 205 లీటర్ల మద్యం సీసాలను సీజ్ చేయడమే కాకుండా.. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న 17 మందిపై కేసులు నమోదు చేశారు. ఇల్లంతకుంట పోలీసుల చొరవ తో మండల వ్యాప్తంగా బెల్టు షాపులు మూతబడి విచ్చలవిడిగా మద్యం దొరకడం ఆగిపోయిందని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు కొనసాగించాలి

కేవలం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంలోనే కాకుండా ఇలాంటి చర్యలు అనునిత్యం కొనసాగిస్తే మేలు జరుగుతుందని పలువురు కోరుతున్నారు. బెల్టు షాపుల్లో ఏ సమయంలోనైనా మద్యం అందుబాటులో ఉండడంతో.. మద్యానికి బానిసైనవారు ఇంట్లో గొడవలు చేసి డబ్బులు ఎత్తుకెళ్లి బెల్టు షాపులపాలు చేస్తు న్నారని వాపోతున్నారు. అక్రమంగా మద్యం అమ్మేవారిపై ఈ చర్య లు ఇలాగే కొనసాగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సహకరించాలి



ఇల్లంతకుంట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇప్పటికే బెల్టు షాపులను అరికట్టాం. మద్యాన్ని సీజ్ చేసి నిర్వా హకులపై కేసులు నమోదు చేశాం. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

– దాస సుధాకర్, ఎస్సై, ఇల్లంతకుంట

అటెన్షన్ ప్లీజ్



కంపు కొడుతున్నా పట్టదా..!

ముస్తాబాద్ పట్టణంలోని మూత్రశాలలు, మరుగుదొడ్లు తలుపులు లేకుండా దుర్గంధం వెదజల్లే కేంద్రాలుగా మారాయి. పట్టణ నడిబొడ్డున పంచాయతీ అధికారులు నిర్మించిన మూత్రశాలల నిర్వహణ మరిచారు. స్త్రీలు, పురుషులకు ప్రత్యేకంగా నిర్మించిన మూత్రశాలలు కేవలం పురుష లు మాత్రమే వినియోగించేలా చేశారు. కనీస నిర్వహణ లేకపోవడంతో చుట్టుపక్కల ఇళ్లవారు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది మూత్రశాలల బయటే విసర్జన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించాలని దుకాణ యజమానులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, ముస్తాబాద్.

మొబైల్ నెంబర్: 95155 75186



దారిపైనే ధాన్యం తూకం..!

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్ర శివారులో ప్రధాన రహదారిపైనే వరి ధాన్యం తూకం వేస్తున్నారు. నిత్యం వాహనాలు నడిచే రహదారి నడి రోడ్డుపైనే ధాన్యం తూకం వేయడం ప్రమాదాలకు కార ణమవుతోంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. కొనుగోళ్లకు ప్రత్యేక స్థలాలను గుర్తిం చకపోవడంతో రైతులు రోడ్లపై ధాన్యం అమ్ముకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. తూకం వేస్తున్న సంద ర్భాల్లో వాహనాలు వేగంగా వెళ్తుండడంతో రైతులు, హమాలీలు ప్రమాదాలకు గురయ్యారు. సం బంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: శ్రీనివాస్, ఏపీఎం, ఎల్లారెడ్డిపేట

ఫోన్ నెంబర్: 98496 43359

బీజేపీకి తగిన గుణపాఠం చెబుతాం

- తుల ఉమకు మద్దతుగా రాస్తారోకోలు



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఉమ మద్దతుదారులు

వేములవాడఅర్బన్: టికెట్ ప్రకటించి, బీఫామ్ ఇవ్వకుండా మోసం చేసిన బీజే పీకి తగిన గుణపాఠం చెబుతామని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ హెచ్చరించారు. వేములవాడలోని తిప్పాపూర్ బస్టాండ్ లో సిద్దాల బాలయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ల దిష్టిబొమ్మను దహనం చేశారు. బీసీని ముఖ్యమం త్రిని చేస్తామన్న బీజేపీ దొరల కోసమే పనిచేస్తుందన్నారు. కేవైసీఎస్ రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ మహేందర్, సిద్దాల నర్సయ్య, లచ్చయ్య, సిద్దాల లక్ష్మి, మహేశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కనకయ్య, గుంటి మహేశ్, భూమల్ల ప్రశాంత్, సంద స్వప్న, చిగుర్ల గట్టయ్య, అనిల్ పాల్గొన్నారు.